# ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర వాణిజ్యమండలి

## డా॥ డి. రామానాయుడు భవన సముదాయము

## ఫిలింనగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 500 096.

## వార్షిక నివేదిక - 2009-10

ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర వాణిజ్య మండలి 2009-10 వార్షిక నివేదిక 27-7-2009 నుండి 24-7-2010 వరకు కార్యవర్గము తరపున సమర్పించుటకు మేము సంతోషించుచున్నాము.

వివిధ అంశాల మీద వివరములోకి వెళ్ళేముందు మాబాధ్యతలు సక్రమముగా నిర్వహించుటకు సభ్యులు ఇచ్చిన సహకారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము. వాణిజ్య మండలి మరియు పరిశ్రమ యొక్క సంక్షేమం కోసం మనస్ఫూర్తిగా కృషి చేస్తామని హామీ ఇస్తూ, సంస్థను సమర్థవంతంగా నడుపుటకు, మరింత మెరుగైన సేవలు అందించుటకు సభ్యులు వారి విలువైన సలహాలను అందించవలసినదిగా కోరుచున్నాము.

నివేదికలోని అంశములను సవివరంగా మీముందు ఉంచుచున్నాము.

1) 26-7-2009 తేదీన జరిగిన సర్వసభ్యసమావేశములో ఈక్రింది పేర్కొనబడిన కార్యనిర్వాహకులు ఎన్నికైనారు.

| | | |
|---|---|---|
| | | **సర్వశ్రీ** |
| **అధ్యక్షులు** | : | డా. వి.వి. బాలకృష్ణారావు |
| **ఉపాధ్యక్షులు** | : | కె. రామసుబ్బారెడ్డి |
| | | సి. కళ్యాణ్ |
| | | ఎ. రవిశంకర ప్రసాద్ |
| **గౌరవ కార్యదర్శులు** | : | కె.సి. శేఖర్‌బాబు |
| | | టి. సాయి సూర్య ప్రసాద్ |
| **గౌరవ సంయుక్త కార్యదర్శులు** | : | జె.వి. మోహన్‌గౌడ్ |
| | | పి. సుబ్రమణ్యం |
| | | వి.వి. రామకృష్ణ |
| | | జి. మహేశ్వర రెడ్డి |
| | | కె. వంశీకిషోర్ |
| | | ఎ. గౌతమ్‌రెడ్డి |
| గౌరవ ట్రెజరర్ | : | బి. శివరామకృష్ణ |
| సెక్టారు ఛైర్మన్లు - ప్రొడ్యూసర్ | : | యమ్. శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి |
| - స్టూడియో | : | ప్రదీప్ కె. షా |
| - డిస్ట్రిబ్యూటర్ | : | వి. నాగేశ్వరరావు |
| - ఎగ్జిబిటరు | : | పి.యస్. భాస్కరరావు |

**2) కార్యవర్గ సమావేశములు :**

గత సంవత్సరము కాలంలో జరిగిన 10 కార్యవర్గ సమావేశములలో 24-2-2010 తేదీన విశాఖపట్నంలో, 28-4-2010 తేదీన విజయవాడలో, మిగిలిన 8 సమావేశాలు హైదరాబాద్‌లో జరిగినవి.రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల కారణంగా నవంబరు, డిసెంబరు 2009 సమావేశాలు నిర్వహించుటకు వీలుపడలేదు. ఈ సమావేశములకు సభ్యులందరు పాల్గొని వివిధ సమస్యల పరిష్కారములో సహకరించినందుకు కృతజ్ఞులము.

**3) సభ్యత్వ సేకరణ :**

ఈ సంవత్సరము వివిధ సెక్టారులలో నమోదైన సభ్యత్వ వివరాలను ఈ క్రింద సూచించన పట్టికలో ఉదహరించబడినది.

| | **జీవిత సభ్యతము** | | **సాధారణ సభ్యత్వము** | |
|---|---|---|---|---|
| **నిర్మాతలు :** | 27-07-09 నుండి 24-07-2010 | 24-07-2010 వరకు మొత్తము | 27-07-09 నుండి 24-07-2010 | 24-07-2010 వరకు మొత్తము |
| రెగ్యులర్ | 99 | 1079 | 1 | 50 |
| ప్రొవిజనల్ | 192 | 2401 | 5 | 80 |
| ప్రదర్శకులు | 13 | 1970 | - | - |
| పంపిణీదారులు | 65 | 597 | - | - |
| స్టూడియోస్ మరియు అవుట్‌డోర్ యూనిట్స్ | 1 | 68 | - | - |
| అసోసియేషన్ | - | 36 | - | - |
| అఫిలియేట్స్ | - | - | - | - |
| **మొత్తము** | **370** | **6151** | **6** | **130** |

ఈ సంవత్సరము ఛాంబరు సభత్వములో ప్రదర్శకుల నుండి ఆశించిన రీతిలో స్పందన లేదు. చాల మంది ప్రదర్శకులను ఛాంబరు సభ్యత్వ పరిధిలోకి తీసుకరావల్సివుంది.

అందువలన నిర్మాతలందరూ "మెంబరు టు మెంబరు డీల్" ను దృష్టిలో ఉంచుకొని, వారి వ్యాపార లావాదేవీలన్ని ఛాంబరులో సభ్యత్వమున్న పంపిణీదారులతో, అదేవిధంగా పంపిణీదారులు ఛాంబరులో సభ్యత్వమున్న ప్రదర్శకులతోనూ జరిపినచో, ఇప్పటి వరకు ఛాంబరులో సభ్యత్వము పొందని పంపిణీదారులు, చిత్రప్రదర్శకులు ముందుకు వచ్చి సంస్థ బలోపేతం అగుటయేగాక, నాన్‌మెంబర్లతో జరిపే లావాదేవీల ఉత్పన్నమయే సమస్యలను కూడా అధిగమించవచ్చును. జిల్లా పంపిణీదారులు మరియు ఎగ్జిబిటర్ అసోసియేషన్‌లు వారు కూడా ఈ విషయంలో చొరవ తీసుకొని వారివారి సంస్థలలో సభ్యత్వము ఉండి ఛాంబరులో ఇంకనూ సభ్యత్వము పొందని వారినందరిని ఛాంబరు సభ్యత్వము తీసుకునే విధంగా సహాయపడవలసినదిగా కోరుచున్నాము.

**4)** ఈ సంవత్సరములో 868 టైటిల్స్ ఛాంబరులో నమోదు చేయబడినవి. క్రిందటి సంవత్సరము 1066 టైటిల్ నమోదు చేయబడినవి.

**<u>5) వాణిజ్య మండలి మాసపత్రిక :</u>**

ఈ మాసపత్రిక సబ్‌ఎడిటర్ శ్రీ యన్. గోపాలకృష్ణ మరియు జర్నల్ కమిటీ సభ్యులు శ్రీ పి. సుబ్రమణ్యం, శ్రీ కె. మురళీమోహన్, శ్రీ నట్టికుమార్, శ్రీ సి.యన్. రావు మరియు శ్రీ జె.వి. మోహన్‌గౌడ్ గార్ల సహకారముతో రూపొందించబడుచున్నది. చిత్ర పరిశ్రమకు సంబంధించిన విషయములపై శీర్షికలను పంపిన మాసపత్రిక మరింత ప్రయోజనకారి కాగలదని భావిస్తున్నాము.

**<u>6) ఆడిటర్లు మరియు న్యాయ సలహాదారుల నియామకం :</u>**

2009-10 సంవత్సరానికి ఫిలించాంబరుకు మెసర్స్ బ్రహ్మయ్య అండ్ కంపెనీ, హైదరాబాద్ వారిని స్టాట్యుటరీ ఆడిటర్స్‌గా, డా. ఐ. సుజాత గారిని న్యాయ సలహాదారుగా నియమించడమైనది. వారిసేవలు సంతృప్తికరంగా ఉన్నవి. జమ, ఖర్చులను క్వార్టర్లీ ప్రాతిపదికన పరిశీలించి తగు సూచనల కొరకు అంతర్గత ఆడిటర్లు " మెసర్స్ జి.పి. అసోసియేట్స్ " సేవలను జనవరి 2010 నుండి వినియోగించుకొనుచున్నాము. వారు వాణిజ్యమండలి, హైదరాబాద్, 1-4-09 నుండి జమా, ఖర్చులు మొదలగునవి పరిశీలించి తగు సూచనలిచ్చారు.

**<u>7) ప్రివ్యూ థియేటర్ మరియు గెస్ట్‌వింగ్ :</u>**

ప్రివ్యూ థియేటర్ మరియు గెస్ట్‌వింగ్ సేవలను వినియోగించుకొంటూ ఛాంబరుకు మద్దతు నిస్తున్న సభ్యులందరికి మా ధన్యవాదములు. గెస్ట్‌వింగ్ చార్జీలు మరియు ప్రివ్యూ థియేటర్ డిటియస్ చార్జీలు సభ్యుల సౌకర్యార్థం 1-6-10 తేది నుండి అమలులోనికి వచ్చినవి. ఈ సంవత్సరము ప్రివ్యూ థియేటర్ డి.టి.యస్ ద్వారా రూ.6,93,595/- మరియు మోనో రూ.1,27,815/-, గెస్ట్ వింగ్ మరియు కాన్ఫరెన్స్‌హాలు ద్వారా రూ. 23,61,300/- అదాయము లభించినది. సభ్యుల సౌకర్యార్థము మరింత మెరుగైన సౌకర్యములు కలుగజేయుటకు 2008 లో ఆధునీకరణ చేయబడినది. వాణిజ్యమండలి ప్రివ్యూ థియేటర్ సౌకర్యంను నిర్మాతలు వినియోగించుకొని తద్వారా ఆదాయము పెంపుదలకై తోడ్పడవలసిందిగా కోరుచున్నాము.

**8)** తెలుగుచలనచిత్ర పరిశ్రమ ఎదొర్కొంటున్న పలుసమస్యలను వినతి పత్రాల ద్వారా గౌరవముఖ్యమంత్రిని పలు పర్యాయములు కలుసుకోగా, వీటిని పరిష్కరించుటకు తగు చర్యలు తీసుకుంటామని తెలియజేయుచూ వారు సానుకూలంగా స్పందించారు.

**<u>9) నివాళులు :</u>**

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో వివిధవిభాగాలకు చెందిన ఈక్రింది వారు పరమపదించారు.

1. శ్రీ రంగారెడ్డి, డిస్ట్రిబ్యూటర్
2. శ్రీ టి.వి. ప్రసాద్, డిస్ట్రిబ్యూటర్
3. శ్రీమతి యస్. వరలక్ష్మి, ప్రముఖనటి
4. శ్రీ యస్. వెంకటరత్నం, నిర్మాత
5. శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు, ప్రముఖనటులు
6. శ్రీ ఆర్. నాగేంద్రబాబు, ఎగ్జిబిటరు
7. శ్రీ యు. సూర్యనారాయణ, నిర్మాత

8. శ్రీ కిశోర్‌బాబు, నిర్మాత
9. శ్రీ పద్మనాభం, సుప్రసిద్ధ హాస్యనటులు
10. శ్రీ వేటూరి సుందరామమూర్తి, ప్రముఖ గేయకారులు
11. శ్రీ వి. కృష్ణరావు (చాగల్లు), ఎగ్జిబిటరు
12. శ్రీ ఎ. వెంకటరత్నం, నిర్మాత
13. శ్రీ జి. రామ్‌ప్రసాద్, డిస్ట్రిబ్యూటర్
14. శ్రీ శాంతిలాల్ సోలంకి, ఎగ్జిబిటరు

వీరందరికి చలనచిత్ర వాణిజ్య ఘనంగా నివాళులు అర్పించినది.

**అవార్డులు :**

2008 సంవత్సరమునకు ప్రతిష్టాత్మక దాదాసాహెబ్‌పాల్కే అవార్డును ప్రముఖ సినిమాటోగ్రాఫర్ శ్రీ వి.కె. మూర్తి, రఘుపతి వెంకయ్య అవార్డు శ్రీమతి విజయనిర్మల మరియు యన్.టి.ఆర్ అవార్డు శ్రీమతి జమున, మరియు బి.యన్.రెడ్డి అవార్డు శ్రీ కె.బి. తిలక్ మరియు నాగిరెడ్డి చక్రపాణి అవార్డు ఎ. రమేష్‌ప్రసాద్‌ల కు లభించుట చాల సంతోషకరమైన విషయము. అందుకు తెలుగు చలనచిత్ర పరిశ్రమ తరుపున మరియు వాణిజ్య మండలి తరపున శ్రీ వి.కె. మూర్తి, శ్రీమతి విజయనిర్మల, శ్రీమతి జమున, శ్రీ కె.బి. తిలక్ మరియు ఎ. రమేష్‌ప్రసాద్ గారికి హృదయ పూర్వక అభినందనలు.

**10) ఫిక్స్‌డ్ డిపాజిట్**

కార్యవర్గ సమావేశములలో సభ్యుల సూచనకు అనుగుణంగా కొంత మొత్తమును ఈ క్రింది ఉదహరించిన ప్రకారం వివిధ బ్యాంకులలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడమైనది.

| S.l.No | Account No | Name of Bank | Date of Dep | Date of Matured | Deposit Amt | Interest rate | Matured Amount |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 112220023000855 | ANDHRA BANK | 14.08.2009 | 14.08.2010 | 5,498,939.00 | 7.25% | 5,908,583.00 |
| 2 | 408403311000057 | VIJAYA BANK | 22.08.2009 | 22.08.2010 | 1,622,641.00 | 7.45% | 1,746,247.00 |
| 3 | 408403311000056 | VIJAYA BANK | 22.08.2009 | 22.08.2010 | 1,081,760.00 | 7.45% | 1,164,631.00 |
| 4 | 990310010327 | UCO BANK | 26.11.2009 | 26.11.2010 | 1,167,795.00 | 7.00% | 1,251,712.00 |
| 5 | 408403311000380 | VIJAYA BANK | 23.12.2009 | 23.12.2010 | 1,200,000.00 | 7.00% | 1,286,231.00 |
| 6 | 408403311000381 | VIJAYA BANK | 23.12.2009 | 23.12.2010 | 1,200,000.00 | 7.00% | 1,286,231.00 |
| 7 | 408403311000382 | VIJAYA BANK | 23.12.2009 | 23.12.2010 | 1,200,000.00 | 7.00% | 1,286,231.00 |
| 8 | 408403311000383 | VIJAYA BANK | 23.12.2009 | 23.12.2010 | 902,374.00 | 7.00% | 967,218.00 |
| 9 | 408403311000468 | VIJAYA BANK | 16.07.2010 | 16.07.2011 | 4,543,607.00 | 7.00% | 4,870,106.00 |
| | Total | | | | 18,417,116.00 | | 19,767,190.00 |

Total Deposit amount Rs. One Crore Eighty Four Lakh Seventeen Thousand One Hundred and Sixteen Only

**12) ఫిర్యాదుల పరిష్కారము :**

**ఎ) ఆంధ్రా ఏరియా :**

ఈ సంవత్సరము రెండు ఫిర్యాదులు మాత్రమే వచ్చినవి. డిస్ట్రిబ్యూటర్ నుండి ఒక నిర్మాతపై ఫిర్యాదు రాగా దీనిపై కన్సిలియేషన్ కమిటీ ఒక సమావేశము నిర్వహించినది. రెండో ఫిర్యాదులో ఫిర్యాదు దారుడు కోర్టును ఆశ్రయించినందున దీనిని కమిటీ నివేదించవలెను.

**బి) తెలంగాణా ఏరియా :**

ఈ సంవత్సరము 9 పిర్యాదులు వచ్చినవి 3 ఫిర్యాదులలో ఇరుపార్టీలు పరస్పర అంగీకారముతో రాజీ చేసుకున్నారు. ఫిర్యాదు దారుడు పంపిన లేఖను రెండవ పార్టీకి పంపగా, వెంటనే చెల్లింపు చేయగా ఒక ఫిర్యాదు క్లోజ్ అయినది. ఒక పిర్యాదు విషయంలో అగ్రిమెంటు చేసుకున్న వ్యక్తిగాక ఇతర వ్యక్తి పిర్యాదు చేశారు. ఇంకొక

ఫిర్యాదులో ఫిర్యాదు దారుడు ఛాంబరులో, జిల్లా అసోసియేషన్లలో ఫిర్యాదు నమోదు చేయగా, జిల్లా అసోసియేషన్లు ఫిర్యాదును ఉపసంహరించకోవలసినదిగా కోరగా వారు నిరాకరించారు. ఇంకా రెండు ఫిర్యాదులకు సంబంధించి రెండవ పార్టీ అయిన నిర్మాతలు వారిచ్చిన చిరునామాలలో లభ్యము కాలేదు. చివరి ఒక ఫిర్యాదు సదరు నిర్మాతకు పంపడమైనది.

**<u>13) యాంటీ వీడియో పైరసీ సెల్ :</u>**

యాంటీవీడియో పైరసీసెల్ మే **2005** నుండి మార్చి **2009** వరకు పనిచేసింది. ఛీఫ్‌కోఆర్డినేటర్ ఒక్కరే సెక్రటేరియట్ / డిజిపి ఆఫీసులలో పైరసీకి సంబంధించిన పని చూచుటకు మరియు హైకోర్టులో రిట్ పిటిషన్ గురించి పనిచేసినారు. తిరిగి మార్చి **2010** నుండి గ్రేటర్ హైదరాబాద్ నగరం కొరకు కొద్ది మంది సిబ్బందితో అనగా ఒక రిటైర్డ్ సి.ఐ, ముగ్గురు రిటైర్డ్ ఎస్సైలు ఒక ఆఫీసు అసిస్టెంట్ మరియు ఇద్దరిని సర్వేలెన్స్ కొరకు తీసుకొని సెల్ పనిచేయుచున్నది. వీరిని నియమించిన తర్వాత **10** కేసులు పెట్టించడమైనది. గతంలో పోలీసు వారి పరిశోధన నామమాత్రంగా ఉన్నందున పై **10** కేసులలో పద్ధతి ప్రకారంగా పూర్తి పరిశోధన చేయించి పూర్తి రికార్డు కోర్టుకు కావలసిన సాక్ష్యం సేకరించి పోలీసు అధికారులకు ఇవ్వబడుచున్నది. ఈ కేసులలో నిందితులకు శిక్ష పడగలదని ఆశిస్తున్నాము. ఇంతవరకు **5296** మంది పైరసీకి పాల్పడిన వారిపై పోలీసు శాఖ ద్వారా **5194** కేసులు పెట్టించారు. సరైన సాక్ష్యంలేని కారణంగా జూన్ **2010** వరకు **1219** కేసులలో నేరస్థులపై సెష్పల్ కోర్టులో కేసులు కొట్టివేయబడినవి. ప్రస్తుతము సిబిసిఐడి విభాగములో ఒక డియస్‌పి శ్రీ జె. చెన్నయ్య గారిని పైరసీ కేసులు చూచుటకు ఐజిపి సిఐడి శ్రీ వి.యస్.కె. కౌముది, ఐపియస్ గారి పరివేక్షణలో నియమించారు. గతంలో ఇదే స్థానంలో శ్రీ యస్. ఉమాపతి ఐజిపి సిఐడి గారు పనిచేశారు. వీడియో పైరసీ తరపున ఇద్దరిని సర్వేలెన్స్ పెట్టిన తర్వాత ఒపెన్‌గా ఈ క్రింది ప్రాంతములలో జరుగుచున్న పైరసీ విసిడి / డివిడి వ్యాపారం **90%** వరకు తగ్గినది. శివమందిర్ పుట్‌పాత్, పత్తరగట్టి, జుమ్మేరాత్ బజార్, బ్యాంక్‌స్ట్రీట్ కోఠి, సికింద్రబాద్ రైల్వేస్టేషన్ ఎదురుగా, గురుద్వార్ సికింద్రాబాద్ దగ్గర, ప్యాట్నీ × రోడ్, అమీర్‌పేట్, శంషాబాద్ బజార్, కొండాపూర్ బజార్, తుక్కుగూడ బజార్, మియాపూర్ బజార్, హుస్సేన్ షా వలి బజార్, నార్సంగి బజార్.

**12-7-10** నాడు ఐజిపి సిఐడి శ్రీ వి.యస్.కె. కౌముది గారు ఛీఫ్ కోఆర్డినేటర్‌తో కలిసి 15వ అడిషనల్ ఛీఫ్ మెట్రో పాలిటిన్ మెజిస్ట్రేట్ గారిని వీడియో పైరసీ ట్రైల్ సెష్పల్ కోర్టులో కలిసినారు. రాష్ట్రమంతటికిని వీడియో పైరసీ విచారణ హైదరాబాద్‌లో గల స్పెషల్ కోర్టువలన ఎటువంటి ఉపయోగం లేకుండా పోయినదని, స్థానిక పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన స్థానిక కోర్టులో వీడియో పైరసీ కేసులను విచారింపబడిన కొంతవరకు పలితం ఉండగలదని, స్పెషల్ కోర్టు హైదరాబాద్ నగరానికి మాత్రమే పరిమితం చేసిన బాగుటుందని మేజిస్ట్రేట్ గారు అభిప్రాయపడినారు. ప్రసుత్తము డియస్‌పి కాకుండా యస్ఐ కి వీడియో షాపులను తనిఖీ చేయు అధికారం ఉన్నందున జిల్లాలలో స్థానిక చలనచిత్ర యాజమాన్యం వారు జిల్లా పోలీసు సూపర్‌నెంట్‌గారిని జిల్లా కలెక్టర్ గారిని కలిసి లైసెన్స్ లేకుండా వీడియో లైబ్రరీ వ్యాపారం చేయుట చట్టరీత్యా నేరం అని ప్రతి వీడియో లైబ్రరీ వారు తప్పని సరిగా లైసెన్స్ తీసుకునే విధంగా తనిఖీ చేయించిన చాల వరకు పైరసీని ఆరికట్టవచ్చును. ప్రస్తుతము ఛీఫ్ కోర్డినేటర్ శ్రీ పి. కేశవరెడ్డి గారు **13-7-10** నుండి నాలుగు మాసముల సెలవు మీద అమెరికా వెళ్ళినారు.

పైరసీ విచ్చలవిడిగా లేకుండా కొంతవరకు అదుపులో ఉన్నదని భావించడం అయినది. నిర్మాతలు, పంపిణీదారులు, ప్రదర్శకులు పూర్తి సహకారము అందించిన పైరసీని చాలవరకు అదుపులో పెట్టవచ్చును.

**<u>14) ఛాంబరు కార్యకలాపాలు :</u>**

హైదరాబాద్ ప్రధాన కార్యాలయముగా, విజయవాడ, గుంతకల్, విశాఖపట్నం మరియు తిరుపతి ప్రాంతీయ కార్యాలయములు చక్కని అవగాహనతో సభ్యులకు సంతృప్తికరమైన సేవలు అందించుచున్నవి. విజయవాడ,

విశాఖపట్నం, గుంతకల్ కార్యాలయములకు స్వంత భవనములు కలిగియుండగా, అట్టి సౌకర్యము హైదరాబాద్, తిరుపతి కార్యాలయములకు కూడా కలిగించవలసిన ఆవశ్యకతను క్రొత్త కార్యవర్గం సమీక్షించి ఆదిశగా సాకారం అయ్యేటట్లుగా చర్య చేపట్టగలరని ఆశిస్తున్నాము.

**విజయవాడలోని ఫిలిం ఛాంబర్ బిల్డింగ్ ప్రగతి :**

గత సంవత్సరం అప్పటి అధ్యక్షులు శ్రీ కె.యస్. రామారావు గారి అమృత హస్తాలతో శంకుస్థాపన చేయబడిన ఎక్స్‌టెన్షన్ బిల్డింగ్ నందు **500** మంది కూర్చొనుటకు వీలుగా ఉన్న సువిశాలమైన ఫంక్షన్ హాలు మరియు **100** మంది ఒకేసారి భోజనము చేయటకు వీలైన డైనింగ్ హాలు, సెంట్రల్ ఎ.సి సిస్టమ్‌తో నిర్మాణము పూర్తి చేయుట జరిగినది. అధ్యక్షులు శ్రీ వి.వి. బాలకృష్ణారావు గారి వితరణతో ఇచ్చిన రూ. **5,00,000/-** భూరి విరాళముతో ఈ బృహత్కర కార్యక్రమము సుసాధ్యమైనది. అందుకు కృతజ్ఞతా సూచకముగా ఈ కళ్యాణ మండపమునకు " ఉషా బాలకృష్ణారావు కళావేదిక ఎ.సి" అని నామకరణము చేయుట జరిగినది.

మొదటి అంతస్తునందు నిరుపయోగముగా యున్న కారిడార్‌ను, మాజీ అధ్యక్షులు మరియు పూర్ణాపిక్చర్స్ అధినేతలు అయిన శ్రీ గ్రంధి విశ్వనాథ్ గారు సహృదయముతో ఇచ్చిన రూ. **2,50,000/-** విరాళముతో వారి తండ్రిగారు అయిన స్వర్గీయ శ్రీ గ్రంధి కామరాజ్‌గారి పేరిట పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌తో కూడిన రౌండ్ టేబుల్ ఎ.సి. కాన్ఫరెన్స్ హాల్‌ను **75** మంది ఒకేసారి కూర్చుని సమావేశము జరుపులాగున ఏర్పాటు చేయుటమైనది. ఈ మీటింగు హాలులో యల్‌సిడి ప్రొజెక్షన్ సిస్టమ్‌ను కూడా ఏర్పాటు చేయుటమైనది.

పడమర వైపు ఖాళీగా ఉన్న స్థలముపైన స్లాబ్ నిర్మాణము కావించి, మరియు దక్షిణము వైపు ప్రధాన భవంతిని సర్వాంగ సుందరముగా తీర్చిదిద్ది లిఫ్ట్ ఏర్పాటు చేయుట జరిగినది. తదుపరి విజయవాడలో జరుగు మీటింగ్ నాటికి లిఫ్టు సిద్దము అగుతున్నది. ఛాంబరు నందు గల ఎ.సి మరియు ఇతర ఎలక్ట్రికల్ వాడకమునకు ఎట్టి అంతరాయము లేకుండా ఫంక్షన్ మొదలగునవి జరుగునపుడు ఉపయోగపడులాగున **125** కెవిఎ కిర్లోస్కర్ సౌండ్ ప్రూఫ్ జనరేటర్ ఏర్పాటు చేయుట జరిగినది. ప్రస్తుతము ఉన్న వంటశాలలో ఫ్లోరింగ్ టైల్స్ వేయించి గ్యాస్ పైపులైనుతో కూడుకున్న అత్యాధునికి గ్యాస్ స్టౌవ్‌లను ఏర్పాటు చేయటమైనది. ప్రస్తుతము మొదటి అంతస్తులో ఉన్న **4** డబుల్ ఎ.సి రూమ్స్, **4** సింగల్ ఎ.సి రూమ్స్‌లకు తోడు రెండవ అంతస్థులో అత్యంత అధునిక సౌకర్యములతో కూడుకున్న **2** డీలక్స్ రూంలను నిర్మాణము కావించి, సదరు రూముల ముందువైపున సువిశాలమైన కారిడార్‌ను ఏర్పాటు చేయడమైనది. ప్రస్తుతము ఛాంబర్‌కు ఉన్న పవర్ సప్లై కెపాసిటీని **41**కెవిఎ నుండి **54**కెవిఎ కెపాసిటీకి అప్‌గ్రేడ్ చేయుటమైనది. మొదటి అంతస్తుకు **34**కెవిఎ కెపాసిటీకి తగిన నూతన విద్యుత్ కనెక్షన్ తీసుకొనుట జరిగినది. ఇందుకు అనుగుణముగా పై రెండు విధ్యుత్ కనెక్షన్‌లను సమన్వయ పరచుచూ ఛాంబర్ భవంతికి ఆగ్నేయము వైపున **160** కెవిఎ కెపాసిటీ కలిగిన నూతన ట్రాన్స్‌ఫారమర్‌ను ఏర్పాటు చేయడమైనది. ఇది వరలో ఉన్న ఎలక్ట్రికల్ వైరింగ్ సిస్టమ్ స్థానే బస్‌బార్ సిస్టమ్‌తో కూడుకున్న అత్యాధునికమైన ప్యానల్ బోర్డుతో కూడుకున్న కొత్త వైరింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయడమైనది.

**విశాఖపట్నం ఫిలిం ఛాంబరు స్వంత ఫ్లాట్ :**

విశాఖపట్టణంలో ఎ.పి. ఫిలిం ఛాంబరు కార్యాలయమును తేది. **31-10-2003**న ప్రారంభించబడినది. **2003** సం॥ నుండి **2008** సం॥ వరకు శ్రీ వేంకటేశ్వర థియేటర్ పార్టనర్ అయిన శ్రీ జె.యన్. చౌదరి గారి సహకారముతో వారి థియేటర్ అవరణలో ఉంచితిమి. దిన దినాభివృద్ధి చెందుతూ **2008** సం॥ నుండి అద్దె భవనములోకి మార్చడమైనది. **2010** సం॥లో స్వంతంగా నరోనా రోడ్డు, దొండపర్తి జంక్షన్‌కు అనుకొని యున్న బాలాజీ మెట్రో రెసిడెన్సీ వారి సముదాయములో గ్రౌండ్ ఫ్లోర్ నందు ఫ్లాటు నెం. ఎ**101**, ఫ్లాటు నెం. ఎ**105** రెండు ఫ్లాటులు తీసుకోవడమైనది. దీనిని కొనుగోలు చేయుటకు అవసరమయ్యే మొత్తం సొమ్ము హైదరాబాద్

వాణిజ్య మండలి నుండి వచ్చినది. ఒక్కొక్క ప్లాటు విస్తీర్ణం, ప్లాటు నెం. ఎ101, 1700 స్కేర్ ఫీట్, ప్లాటు నెం.2 ఎ105, 1730 స్కేర్‌ఫీట్, ప్లాటు నెం. ఎ101లో ఒక గది గౌరవ సెక్రటరీ గారి ఆఫీసుకు గాను, రెండవగది సిబ్బంది ఆఫీసుకు గాను, మూడవగది గెస్ట్‌వింగ్‌కు గాను మరియు నాలుగువ గది మీటింగ్ హాలుగా నిర్ధారించడమైనది. రెండవ ప్లాటును (ఎ105) గెస్ట్‌వింగ్‌గా నిర్ధారించడమైనది. ఇందులో మూడు గదులను గెస్ట్స్ కొరకు మరియు డైనింగ్ హాలు మరియు లివింగ్ రూము.

ఛాంబర్‌కి దగ్గరలో రైల్వే స్టేషన్ మరియు ఆర్.టి.సి. బస్ కాంప్లెక్స్ ఉన్నవి. రాబోవు కాలంలో ఛాంబర్ ఇంకను బాగుగా అభివృద్ధి చెందగలదని కోరుకుంటున్నాను.

మేము ఛాంబరుకు సంబంధించిన అన్ని విషయముల మీద వివరణ ఇచ్చినట్లుగా భావించి ఇంతటితో ఈ నివేదికను ముగించుచున్నాము. ఈ అవకాశమును వినియోగించుకొని ఇంతవరకు అన్ని విధాలుగా సహకరించిన ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ మరియు సెక్టారు సభ్యుల ఉపకమిటి సభ్యుల, ఆడిటర్ల, న్యాయసలహాదారుల మరియు ఛాంబరు కార్యాలయ సిబ్బంది సహకారంతోనే మా బాధ్యతలను సమర్థవంతముగా నిర్వహించగలిగామని తెలియజేయుటకు సంతోషించుచున్నాము.

**(కె.సి. శేఖర్‌బాబు) (టి. సాయి సూర్య ప్రసాద్)**

గౌరవకార్యదర్శులు